కర్నూలు | నంద్యాల
వార్త
6 అక్టోబర్ 2025 సోమవారం పేజీలు 4

## 2.85 కోట్లతో రోడ్డునిర్మాణానికి భూమిపూజ : ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండలం బాచేపల్లె నుండి అహోబిలం వరకు 8 కిలోమీటర్ల రోడ్డుకు రూ.2.85 కోట్లతో రోడ్డు నిర్మాణానికి బాచేపల్లెలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోకాలంగా అహోబిలం వెళ్లె భక్తులకు బాచేపల్లె నుండి రోడ్డు సరిగా లేదని నా దృష్టికి తీసుకురావడంతో నేను ప్రభుత్వం దృష్టి ్టకి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డుకు అవసరమైన నిధులు తీసుకువచ్చి రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామి మేరకు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింద న్నారు. అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి తిరునాల ప్రారంభం అయ్యేలోపు రోడ్డు పూర్తిఅవుతుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్‌లకు ఎటువంటి నిధులు ఇవ్వకుండా ఎంతో ఇబ్బందులు పెట్టిందని కూటమి ప్రభుత్వం వచ్చాక సర్పంచులు యద్దేచ్ఛగా ప్రతి పనులు చేసుకుంటూ సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీల కతీతంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బాచేపల్లెకు మొదటి విడత ఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద రూ.40 లక్షలు ఇవ్వడం జరిగిందని, రెండో విడతలో రూ.20 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ముస్లీం సోదరుల కోరిక మేరకు షాదిఖాన మసీద్ త్వరలో తీసుకువస్తామని హామి ఇచ్చారు. ఆళ్లగడ్డ మండలం అంతటా అభివృద్ధి పనులు పూర్తి అవుతున్నాయని మొదటి విడత తరువాత మళ్లి రెండో విడతలో ఆళ్లగడ్డ మండలానికి రూ.2 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అహోబిలంలో మొదటి విడత రూ.40 లక్షలు, రెండోవిడత రూ.15 లక్షలు అహోబిలం దొరకొట్టాలకు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు బాచేపల్లెలో ఇళ్ళస్థలాలు ఇవ్వడం జరి గిందని వైసీపీ ప్రభుత్వం వచ్చాక మళ్లీ వాటిని తీసుకున్నా రన్నారు. ఇప్పుడు మళ్లీ మనప్రభుత్వం వచ్చింది కచ్చితంగా అర్హులైన వారికి ఇంటిస్థలాలు ఇప్పించి ఇళ్లు కట్టిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ నూర్జహాన్, కౌన్సిలర్ ఉశేన్‌బాష,

## రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందిస్తాం

**– అవుకు రిజర్వాయర్ సమస ్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి : మంత్రి బీసీ**

**అవుకు రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** గోరుకల్లు రిజర్వాయర్ ఇప్పటికే నిండి యున్నక్రమంలో వచ్చే సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందిస్తామని రైతులు అందోళన చెందవద్దని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొనా ్నరు. ఆదివారం అవుకు రిజరా ్వయర్ పరిస ్థితిపై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్ సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషిచేయడం జరుగుతుందన్నారు. బనగానపల్లె నియోజకవర్గం అవుకు రిజర్వాయర్ పరిధిలో కుంగిన తిమ్మరాజు చెరువు రెవిట్మెంట్‌ను పరిశిలించిన మంత్రి అవుకు రిజరా ్వయర్ మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచా ్చరు. గత కొద్దికాలంగా అవుకు రిజర్వాయర్ నుండి చిన్న లీకేజిలతో నీరు వస్తుందని గతంలో ఈ లీకేజ్‌ను నిపుణుల బృందంతో పరిశీలించి రిపోర్టు ఇచ్చిందన్నారు. ఆ రిపోర్టు అధారంగా ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మరమ్మత్తులకు అత్యవసరంగా కోటి రూపాయలు మంజూరు చేశామనా ్నరు. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖమంత్రి దృష్టికి ఈసమస్యను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషిచేస్తా మన్నారు. గతంలో ఒక మీటరు వరకు ఉన్న లీకేజీ నేడు 3 మీటర్ల వరకు పెరిగిందన్నారు. ప్రజలు, రైతులు అందోళన చెందుతున్న క్రమంలో మీడియా కూడ సంయమనం పాటించా లన్నారు. ప్రజల భద్రత దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్ నీటిమట్టం తగి ్గంచమని అధికారులకు సూచించామన్నారు. ఇటీవల లీకేజ్ పెద్దదైనప్పుడు విజయవాడలో ఉండటంతో అక్కడి నుంచే స్థానికంగా ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశామన్నారు. స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భద్రతాచర్యలు



# మార్పు..సాధ్యమా..!?

జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో గర్భిణులకు ఇష్టారాజ్యంగా సిజేరియన్లు చేసేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొంతమేర సాధారణ ప్రసవాలు జరుగుతున్నా ప్రైవేటు ఆస్పత్రుల్లో మాత్రం 90 శాతం సిజేరియన్లు ఉంటున్నాయి. గర్భిణులు పురిటినొప్పులతో ప్రైవేటు ఆస్పత్రికి వెళితే చాలు.. బిడ్డ అడ్డం తిరిగిందని, ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఉన్నాయని చెబుతూ.. తల్లీ బిడ్డ క్షేమంగా ఉండాలంటే అత్యవసరంగా సిజేరి యన్ చేయాల్సిందేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మరికొందరు వైద్యులు ప్రజల సెంటిమెంట్‌ను ఆసరాగా చేసుకొని ముహూర్తం చూసుకోండి, దాని ప్రకారం ఆపరేషన్ చేసేద్దామని చెబుతూ సిజేరియన్లను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కానీ, కలెక్టర్ తదితర అదికారులు కానీ ప్రైవేట ఆస్పత్రులపై నిఘా సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు అమలుపై కనీసస్థాయిలో ఆకస్మిక తనిఖీలు కూడా చేయడం లేదు. దీంతో ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు సిజేరియన్ల పేరుతో గర్భిణుల కుటుంబ సభ్యుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదే తంతు జరుగుతున్నా పట్టించుకున్న నాధులు లేరు.



- ప్రైవేటు ఆస్పత్రుల్లో ఇష్టారాజ్యంగా.. సిజేరియన్లు..!
- ఏళ్లతరబడి.. పర్యవేక్షణ కరువు
- వైద్యుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని ఆదేశం
- కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరులోనే అధికం
- ప్రైవేటు ఆస్పత్రులపై నిఘా ఏది..!?
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం..


**కర్నూలు అక్టోబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో సిజేరియన్లు చేస్తుండగా తల్లి శిశువులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నా, వైద్యాధికారులు ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదని విమర్శలున్నాయి. ఇదీ ఇటీవల ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం..! రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రు లతో పోల్చితే ప్రైవే టు ఆస్పత్రుల్లో అత్యదికంగా ప్రసవాలు, సిజేరియన్లు జరుగుతున్నాయి. ఇటువంటివి ప్రభుత్వం అంగీకరించదు.. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలి. ఇష్టానుసారంగా సిజేరియన్లు చేయకుండా నిలువరించాలన్నారు. ఆ భాద్యత జిల్లా యంత్రాంగం పై ఉందని ఆదేశాలు జారీ చేశారు. ఇదీ జిల్లాలో పరిస్థితి..!జిల్లాలోని ప్రతి వంద ప్రసవాల్లో తొంబై సిజేరి యన్లే చేస్తున్నారు. సాధారణ ప్రసవం కోసం వైద్యసిబ్బందికి ఆసక్తి చూపకపోవడం. సిజేరి యనే బెటర్ అంటూ చెప్పడంతో గర్భిణులకు కోతఖ తప్పడం లేదు. 202126 సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో వేల సంఖ్యలో ప్రసవాలు జరిగాయి. ఇందులో సాధారణ ప్రసవాలు తక్కువ కాగా.. ఎక్కువ శాతం మందికి సిజేరి యన్లు చేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తం గా ప్రసవాల గణాంకాలపై అధికారులతో సీఎం చంద్రబాబునాయుడు సమీక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కన్నా ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎక్కువగా సిజేరియన్లు జరుగుతున్నట్లు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత ప్రసవాలకు ప్రాధానమి వ్వాలని స్పష్టం చేశారు. కాగా.. సీఎం హెచ్చరికతోనైనా ప్రైవేటు వైద్యుల తీరులో మార్పు వస్తుందా..? అనుకుంటే పొరపాటే.. కాసులు కక్కుర్తి కోసం కోతలు మాత్రం ఆగడం లేదు. దీంతో ప్రైవేటు వైద్యుల్లో మార్పు కనిపించడం లేదని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలలో పుట్టగొడుగుల్లా వెలసిన ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక సంఖ్యలో..

• వివరాలు 2లో

## ఏపీపీ రాత పరీక్ష కేంద్రాన్ని.. పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కర్నూలు, అక్టోబర్ 05, ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల నియామకానికి నిర్వహిస్తున్న రాత పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతున్నాయని తెలిపారు. కర్నూలు కేంద్రంలో మొత్తం 261 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు రెండు విడతల్లో జరిగాయని చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు ఎస్పీ వివరించారు. పరీక్షా కేంద్రం వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, కర్నూలు తాలుకా సీఐ తేజమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## భాషోపాధ్యాయులకు.. ఉన్నతీ'కరుణ'..!

- ఇకపై స్కూల్ అసిస్టెంట్లుగా మార్పు చేస్తూ.. ప్రభుత్వ ఉత్తర్వులు..
- పదోన్నతులతో బదిలీలకు మార్గం సుగమనం..

**కోసిగి, అక్టోబరు 5, ప్రభాతవార్త** భాషను బోధించే ఉపాధ్యాయులను లాంగ్వేజ్ పండిట్ గ్రేడ్-1, గ్రేడ్-2 ఉపాధ్యాయులుగా గతంలో ప్రభుత్వం విభజించింది.. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గ్రేడ్-1, గ్రేడ్-2 ఉపాధ్యాయులు బోధించాల్సి ఉంది.. పాఠశాలలో గ్రేడ్-1. గ్రేడ్-2 పండితులు చేసేది ఒకే పని కావడంతో సమాన పనికి సమాన జీతం ఇవాల్సి ఉంది.. అయితే గ్రేడ్-1తో పోల్చుకుంటే గ్రేడ్-2 ఉపాధ్యాయులకు జీత భత్యాలలో చాలా వ్యత్యాసం ఉండేది.. గ్రేడ్-2 ఉపాధ్యాయులు దీనిపై న్యాయ పోరాటం చేసారు.. డీఈవో పూల్‌లో 6 ఏళ్లుగా పనిచేస్తూ, ఏడాదికోసారి పాఠశాల మారుతూ..స్థిరమైన హోదాలేక, ఫలానా సబ్జెక్టు చెప్పాలన్న దానిపై స్పష్టత లేకపోవడంతో భాషాపండితులు ఆవేదన వ్యక్తం చేస్తున్న వీరందరికి ఇకపై అలాంటి కష్టాలు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నతీకరణ చేసి పదోన్నతిని కల్పించింది.. 2019లో సాధారణ ఎన్నికలు దగ్గర పడటంతో అప్పట్లో ఉన్నతకరణ ముందుకు సాగలేదు.. 2019లో వైసిపీ ప్రభుత్వం జీవో నం.91ను రద్దు చేసి కొన్ని మార్పులతో ఎస్జీటీలకు అనుకూలంగా జీవో నం.77ను అమలు పరిచింది.. దీని ద్వారా పదివేల మంది తెలుగు, హింది, సంస ్కృతము, ఉర్దూతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నతీకరణ పొందారు.. సుమారు రాష్ట్రంలో 1200ల మంది తెలుగు, హింది, ఉర్ధు, సంస్కృత భాషోపాధ్యయులు ఉన్నతీకరణకు నోచుకోక డీఈవో పూల్‌లోకి నెట్టివేయబడ్డారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 114 మంది అప్పటి నుండి శాశ్వత స్థానాలు లేక ఉన్నతీకరణ నోచుకోకపోయారు.. దీంతో ఉన్నత పాఠశాలలో మారుమూల గ్రామాలల్లో ఏడాదికో మారు బదిలీ అవుతూ పని సర్దుబాటు, డిప్యూటేషన్లతో పనిచేస్తున్నారు..

**భాషోపాధ్యాయులకు తెగిన సంకెళ్లు..స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తింపు:-**

ఇప్పటి దాకా డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సంకెళ్లు తెగాయి.. వీరందరిని స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జీవో జారీ చేయడం జరిగినట్లు సమాచారం.. ప్రతి సంవత్సరం ఏదో ఒక గ్రామం కానీ, పట్టణం కానీ వెళ్లాల్సి వచ్చేది.. ఈ నేపథ్యంలో తన కుటుంబాలకు కలసి వెళ్లలేక చతికిలపడేవారు.. ఇకపై అలాంటి బాధలుండబోవని లాంగ్వేజ్ పండిట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

**స్కూల్ అసిస్టెంట్లుగా:-**

రాష్ట్ర వ్యాప్తంగా 1210 మంది పూలే లాంగ్వేజ్ పండిట్లను స్కూల్ లాంగ్వేజ్ అసిస్టెంట్లుగా ఉన్నతీకరణ కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.. 6 యేళ్లుగా శాశ్వత స్థానాలు లేక ఒకచోట పని చేస్తూ మరోచోట జీతం తీసుకుంటూ అవస్థలు పడిన వీరందరికి హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వీరందరికి ఉగ్యోగోన్నతి కల్పించారు..ఈ మేరకు అక్టోబరు 2వ తేది విజయదశమి రోజున డీఈవో పూల్ నుండి బయటపడి ఇకపై అలాంటి కష్టాలు తొలిగినట్లేనని భాషోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# ఢమరుకనాదంతో.. దద్దరిల్లిన దేవరగట్టు..!

- 4 జరికలకు ఇనుప గొలుసును తెంపిన.. గొరవయ్య గాదిలింగ
- భక్తజనుల మధ్య గొరవయ్యల ఆటలు.. ఇనుప గొలుసు తెంపు కార్యక్రమాలు




**ఆలూరు, అక్టోబరు05, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరస్వామి దసరా బన్ని ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాల మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పురోహితులు రవిశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాసన దేవాలయానికి ఇనుప గొలుసును కట్టి పూజలు నిర్వహించారు. గొరవయ్య గాదిలింగ దుర్రు గోబారక్ అంటూ ఇనుప గొలుసును 4 జరికలకు తెంపాడు. అంతకముందు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది గొరవయ్యలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పిల్లనగ్రోవి ఊదుతూ గిన్నెలో పాలు తాగుతూ కొరడాలతో కొట్టుకుంటూ వివిధ భంగిమల్లో వారు చేసిన నృత్యాలు, విన్యాసాలతో దేవరగట్టు ప్రాంగణం ఢమరుకనాదంతో దద్దరిల్లింది. అనంతరం దేవదాసినుల క్రీడోత్సవం, వసంతోత్సవం కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు తిమ్మప్ప, మల్లన్నగౌడ్, డెక్యానాయక్ ఆధ్వర్యంలో వైభవంగా జరిపించారు. గొలుసు తెంపే కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు ఉదయం నుండే తమ పిల్లా పాపలతో దేవరగట్టుకు చేరుకుని స్వామివార్లను ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబరు 27వ తేదీ నుంచి ప్రారంభమైన శ్రీ మాల మల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవాలు కంకణ విసర్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం శ్రీ మాల మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు ఎస్పీ విక్రాంత్‌పాటిల్, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు దిలీప్‌కుమార్, బాలనరసింహులు, వెంకట నరసింహులు, పోలీసులు సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించారు. ఉత్సవాల సందర్భంగా దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైస్‌మిల్లుల్లో రేషన్‌బియ్యం పాలిష్ చేసి విక్రయిస్తున్నారా..!?

- నంద్యాలలో కొన్ని రైస్ మిలుల్లో రేషన్ పాలిష్ మాఫియా నడుస్తుందా..?
- రైస్ మిల్లుల్లో.. అధికారులు దాడులు చేయకపోవడంలో మర్మం ఏమిటి?
- రేషన్‌బియ్యం పాలిష్ చేసి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు




**నంద్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలు అర్ధాకలితో పస్తులు ఉండటాన్ని గమనించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరితారకరామారావు కిలో ఒక్క రూపాయికే బియ్యాన్ని అందించి పేదల కడుపులు నింపారు. ప్రభుత్వాలు మారిన రేషన్ బియ్యం కిలో రూ.2 చేశారు. విఫణి వీధుల్లో రూ.40 రూపాయలు ఉండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు రేషన్ బియ్యం తీసుకుని కొందరు కడుపులు నింపుకొంటున్నారు. ధనిక వర్గాలకు సైతం కొందరికి రేషన్ కార్డులు ఉండటంతో వారికి వచ్చే రేషన్ అమ్ముకుంటున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యాన్ని కొందరు రైస్‌మిల్లు యజమానులు కొనుగోలు చేసి రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి విక్రయిస్తే పెద్దనేరం. రేషన్ మాఫియాను అరికట్టడంలో అధికారులు ఘోరంగా విఫలం అవుతున్నారు. నంద్యాల పట్టణంలో పట్టణ నడిబొడ్డులో ఉన్న రైసు మిల్లుల్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. పట్టణంలో రైస్ మిల్లుల యజమానులు పలుకుబడి ఉండటంతో రైస్ మిల్లులపై అధికారులు దాడులు నిర్వహించాలన్న వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. రైస్‌మిల్లులపై దాడులు చేయకుండ ఉండేందుకు అన్నిశాఖల అధికారులకు భారీగా ముట్టజెపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, నంద్యాలలో రేషన్ పాలిష్ మాఫియా నడుస్తున్న ఒక్క రైస్ మిల్లులో అధికారులు దాడులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. కిలో రూ.10కి కొనుగోలు చేసి రూ.40కి విక్రయిస్తున్నారు రేషన్ బియ్యాన్ని నంద్యాలలో పాలిష్‌చేసి ఇతరప్రాంతాలకు సైతం రవాణా చేస్తున్నా అధికారులకు తెలియకపోవడం విశేషం. నంద్యాలలో ప్రచారమాధ్యమాలు ప్రాణాలకు సైతం లెక్కచేయకుండ వెలులోకి తీసుకుని వస్తున్న అధికారుల్లో చలనం లేదు. నత్త అయినా ఒక అడుగు ముందుకు వేస్తుందో ఏమో కాని నంద్యాలలో అధికారులకు అన్ని తెలిసినా చోద్యం చూస్తున్నారు. ప్రచార మాధ్యమాల్లో వస్తే ముందుగానే ఎవరికి చెప్పాలో వారికి చెప్పి దాడులు చేసిన వాటిని కనిపించకుండ ముందు జాగ్రత్తలు పడే విధంగా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా రైస్‌మిల్లుల్లో దాడులు చేస్తే రేషన్ బియ్యం పాలిష్ బండారం బయటపడుతుందని మేధావులు పేర్కొంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో.. 10 మందికి గాయాలు

**బనగానపల్లె, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** ఆర్టీసి బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో 10మందికి తీవ్రగాయాలు కాగ ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల మేరకు శిరివెళ్ళమండలం కోటపాడు పెద్దమ్మ దర్శనం అనంతరం భక్తులు నందవరం వైపు ట్రాక్టర్‌లో వస్తుండగా మండలంలోని టంగుటూరు వద్ద ట్రాక్టర్‌ను ఆర్టీసి బస్సు ఢీకొనడంతో ట్రాక్టర్ తిరిగిపడింది. ఈఘటనలో 10 మంది గాయపడగా వారిని చికిత్స నిమిత్తం బనగానపల్లె ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి జరిగిన సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.



## కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**




**దేవనకొండ, అక్టోబరు05, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రమైన దేవనకొండలో వెంకటసాయి ట్రేడర్స్ అండ్ బ్రదర్స్ కట్టా శ్రీదేవి అండ్ కట్టా వేణుగోపాల్‌రావు, ముద్దన వెంకట శ్రీదేవి, ముద్దన సదాశివరావు ఏకైక కుమార్తె వేణుశ్రీ– మునికుమార్‌ల నిశ్చితార్థం లక్ష్మీరంగా కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ సమావేశమై మాట్లాడారు. గ్రామస్థాయిలో టీడీపీ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు అన్నివర్గాల సంక్షేమం కోసం పాటు పడుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, రామారావునాయుడు, రామదాసుగౌడ్, రాజశేఖర్‌గౌడ్, మల్లెపల్లె రంగడు, శాంతికుమార్, బండిగింజల రంగన్న, మలకన్న, ఆకుల వీరేష్, వెంకటస్వామిగౌడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరకుమారుని ప్రగల్భాలు మానుకో మాజీ

**: అట్టహాసముగా మార్కెట్ యాడుల చైర్మన్‌ల ప్రమాణస్వీకారము : బారీగా తరలివచ్చిన జనం : నాగలాఇ బహుకరించిన బనగానపల్లె చైర్మన్**







**కోవెలకుంట్ల, అక్టోబరు 5,ప్రభాతవార్త**

మాజీ యంయల్ఎ కాటసానిరామిడెడ్డి ఉత్తకుమారుని ప్రగల్భాలు ఇకనైన మానుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలుపెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాజీ యంయల్ఎపై నిపుల వర్షము కురిపించారు. అదివారము కోవెలకుంట్ల, బనగానపల్లె మార్కెట్‌యాడు చైర్మన్ ప్రమాణ స్వీకారము అట్టహాసముగా నిర్వహించారు. కోవెలకుంట్ల చైర్మన్ గా మదులత, బనగానపల్లె చైర్మన్ కాటిరెడ్డిమల్లికార్జునరెడ్డి, రెండు మార్కెట్‌ల డైరెక్టర్లతో ప్రమానీ స్వీకారము చేయించారు. ఈప్రమాణ స్వీకార కార్యక్రమమునకు నియోజక వర్గంలోని 5మండలాల నుండి బారీసంఖ్యలో రైతులు జనము పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారానికి వచ్చిన నాయకులు అందరుయ ప్రసంగించారు. ఈకార్యక్రమంలో గువ్వల సుబ్బారెడ్డి కాటసాని చంద్రశేఖరరెడ్డి, యస్ఎ గఫూరు, పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల మురళీ, చల్లా విజయబాస్కరరెడ్డి, మెట్ల రామిరెడ్డి, ఐంవి ఉగ్రసేనారెడ్డి, పక్కిరారెడ్డి, ములె రామేశ్వరరడెడ్డి నంద్యాల రామేశ్వరరెడ్డి, పేరుసోమల శంఖరరెడ్డి, బెలుం సురేష్‌రెడ్డి, బారీ సంఖ్యంలో కార్యకర్తలు పాల్గొన్నారు ఈసందర్బముగా ఏర్పాటు చేసిన సమావేషములో మంత్రి బిసి ఏకంగా గంట పాటు ప్రసంగించారు. అబివృద్ధిని గురించి చర్చించుకోవడానికి ఎక్కడిక రమ్మనా వస్తా మీరు రడీనా అంటు సవాల్ విసిరారు. తాము చేస్తున్న అబివృద్ధిని చూసి ఓర్వలేక ఉత్తరకుమారుని ప్రగల్భాలు పలుకుతున్నావని అరోపించారు. కక్ష సాదింపు చర్యలు పాల్పడుతున్నది నేడు నేను కాదు నాడుమీరు పాల్పడారని అరోపించారు. గతంలో ఇప్పుడు నేను ఎన్నికేసులు పట్టించాను మీరు గతంలో ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేయించారో మీరు తెలియదా అంటు నిప్పులు చేలరేగారు. తాను నిదులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయించిన ప్రతి పనిన నిలిపి వేయించారని అరోపించారు. రింగు రోడు, బైపాస్, చివరకు ముస్లీంలకు సంబందిచిన షాదీకానను కూడానిలిపి వేయించారని అరోపించారు. ఇలా చెపకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని అరోపించారు.మేము అదికారములోకి వచ్చిన పిదప ఎంత అబివృద్ధి చేశామో ఈ 16నెలల కాలంలో కనిపించలేదా.త్వరలో బనగానపల్లెకు మరె 4కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. తనకుటుంబము గురించిపాలుతాగే చిన్నపిల్లాడిని అడిగిన చెబుతారు. మీరు గురించినేను చెప్పనక్కరలేదు జనంకే తెలుసని అన్నారుమేము అదికారములోకి వచ్చిన పిదప 3000లను రూ 4000పించను ద్వీపము పథకము స్రీశక్తి, ఉచితగ్యాస్, యన్‌టిఅర్ రైతు భరోసా, తల్లికా వందనము, పాటశాల్లో విద్యార్తులకు సన్నబియ్యముతో బోజనము, నిన్నగాక మొన్న అటోకార్మికులు సహాయం చేయడము సూపరు సిక్సు అంటే ఇవి కావా కాటసాని. ఇవి చేయ్యడము తో మీరు మాప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారా? ఇలా అదినుండి చివరి వరకు ఉద్రేగపూరితము మంత్రి ప్రసంగించారు.

## మార్పు..సాధ్యమా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** సిజేరియన్లు చేస్తూ గర్భిణీల నుంచి వేలాది రూపాయలు దోచుకుంటున్నారు. ఇందులో ప్రధానమైనవి కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు కర్నూలు బైపాస్ రోడ్డు పక్కనే పోలంలో ఏర్పాటు చేసిన నర్సింగ్ హోం, వీవర్స్ కాలనీ లో ఏర్పాటు చేసిన ఓ నర్సింగ్ హోం లో కార్పొరేట్ తరహాలో వైద్యం మాఫియా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ రెండు నర్సింగ్ హోం లపై జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో నిఘా ఉంచితే సిజేరియన్ ల బాగోతం బట్టబయిలు అవుతుందని ప్రజలు కోరుతున్నారు. ..సీఎం ఆదేశాలను ఖాతరు చేయని ప్రైవేట్ ఆస్పత్రులు ..సీఎం ఆదేశాలు నెరవేరాలంటే ఆస్పత్రుల్లో ప్రసవాలకు వస్తున్న వారి వివరాలతో పాటు.. ర్యాండమ్ గా తనిఖీలను వైద్యాధి కారుల బృందం చేపట్టాలి. ఇందుకు పక్క జిల్లా వైద్య బృందం వస్తేనే బాగుంటుంది. గర్భిణీకి సంబంధించిన వైద్యపరీక్షలు.. ఇతరత్రా రిపోర్టులను పరిశీలించాలి. నిజంగా సిజేరియన్ అవస రమైతేనే చేశారా..? అన్న విషయాన్ని నిర్ధారిం చాలి. అలా అయితేనే కొన్నాళ్లకైనా సిజేరియ న్లకు కట్టడి పడుతుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతినెలా కలెక్టరేట్లో ప్రసవాలు, సిజేరియన్లపై అధికారులు సమీక్ష చేపట్టాలి. ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని సూచనలిస్తే సత్వర ఫలితముంటుంది. లేదంటే కోతలకు అడ్డుపడే అవకాశముండదు. ఇలాగె కొనసాగితే ప్రభుత్వ వైద్యానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉన్నది. వీటిని గుర్తుంచి ప్రభుత్వ పెద్దలు జిల్లా వైద్యాధికారులు స్పందించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

**– మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ**

**– మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యం**


**దేవనకొండ, అక్టోబరు05, ప్రభాతవార్త;**



అక్షిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సబ్సిడీ కింద అందిస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్లకొండ గ్రామంలోని మహిళలకు 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ మహిళలు సబ్సిడీ కింద కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా రాణించాలన్నారు. అక్షిత చారిటబుల్ ట్రస్టు సేవలు మరువలేనివన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. అలాగే మహిళల కోసం ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, అక్షిత చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామాంజనేయులు (అంజిస్వామి), టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, రామదాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, మల్లెపల్లె రంగడు తదితరులు పాల్గొన్ననరు.

## ఆనందోస్థవాలతో అమ్మవారి వసంతోత్సవం

**నందికొట్కూరు, అక్టోబరు 5,ప్రభాతవార్త:**



శ్రీ చక్ర సహిత వాసవి కన్యకాపరమేశవ్వరీ దేవస్థానంలో దేవి శకణ్నవరాత్రులలో చివరి రోజు అమ్మవారి వసంతోత్సవం కార్యక్రమం అనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి పల్లకిలో భక్తుల మధ్య ఆలయం నుండి నగరేశ్వరస్వామి దేవస్థానం వరకు వెళ్ళి అక్కడి నుండి తిరిగి గుడికి చేరుకున్నారు. యువకులు రంగులు చల్లుకుంటూ వేడుకలు నిర్వహించారు. దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలలో చేరుగ్గా పాల్గొని సహకరించిన కమిటీ వారికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీంశెట్టి జయయరామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి మహిళా మండలి, వాసవి సేవాదళ్, ఆవోపా మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**– పెండింగ్‌లో ఉండే బీసీ గురుకుల పాఠశాల భవనాలు పూర్తిచేయాలి – బనగానపల్లె నియోజకవర్గాన్ని విద్యాహాబ్ మార్చాలి – ఏఐఎస్ఎఫ్**

**బనగానపల్లె, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**



పట్టణంలోని ఎఐఎస్ఎఫ్ కారా ్యలయంలో నియోజకవర్గాస్థాయి ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి సూర్యప్రతాప్, మాజీ నాయకులు సుంకయ్య, బాలకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి శివయ్యలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సహకరించాలని ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామిలను అమలుచేయాలని మెడికల్ ప్రైవేటీకరణను అపాలని పెండింగ్‌లోఉండే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఫీజు విడుదల చేయాలని, ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ హాస్టళ్ళకు సదుపాయాలు కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా చదువుతున్న ప్రతి విద్యార్థిని అదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బనగానపల్లె పట్టణ శివారులో పెండింగ్‌లో ఉన్న గురుకుల పాఠశాల భవనాన్ని పూర్తిచేయాలని, పాఠశాలకు సరైన భవనాలు లేక విద్యార్థుల అసౌకర్యాల మధ్య విద్యను నేర్చుకుంటున్నారన్నారు. రోడ్ల, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి చొరవచూపి పెండింగ్‌లో గురుకుల పాఠశాల భవనాన్ని పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో బిటెక్ కళాశాలను ఏర్పాటుచేస్తానని మంత్రి హామి ఇచ్చారని ఆ హామిని నేరవేర్చి నియోజకవర్గాన్ని విద్యాహాబ్‌గా మార్చి వెనకబడిన తరగతి కుటుంబాల విద్యార్థులకు ఆదుకోవాలని వారు మంత్రిని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మత్తేసు, షేక్షావలి, షాషా వలి, బాబు, చింటు, మనోజ్, శ్రావణ్, బ్రహ్మం, సుదర్శన్, కిరణ్, సుభాష్, సునీల్, కృష్ణ, కుబేర్ నాయక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి

**– గడ్డం వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి – మాల మహానాడు రాష్ట్ర మాల మహానాడు నాయకులు అశోకరత్నం, ఆదోని గౌరవాధ్యక్షులు కుంకనూరు వీరేష్**


**ఆదోనిలీగల్, అక్టోబరు05, ప్రభాతవార్త;**



పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో కేంద్ర కార్మికశాఖ, మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంటకస్వామి 95వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మాల మహానాడు నాయకులు అశోకరత్నం ఆధ్వర్యంలో మాల మహానాడు ఆదోని గౌరవాధ్యక్షులు కుంకనూరు వీరేష్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు గడ్డం వెంకటస్వామి మంత్రిగా పనిచేసిన సమయంలో అనేక సేవలందించారన్నారు. ఏడుసార్లు ఎంపీగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఎన్నో ఉన్నత పదవులు పొందారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఆయన తనయుడు తెలంగాణ వివేక్ వెంకటస్వామి తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేస్తూ ఎన్నో ఉద్యమాల్లో పాల్గొంటున్నారన్నారు. బడుగు, బలహీనవర్గాలకు ఎంతగానో సేవలు అందించిన ఇటువంటి నాయకులను మనం ఎప్పుడూ స్మరించుకుంటూ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు వై.పి.గంగాధర, మాల మహానాడు ఆంధ్రప్రదేశ రాష్ట్ర యూత్ అద్యక్షులు మాల అశోక్‌కుమార్, సీనాస్వామి, ఒగన్న, చిన్నహోతూరు గంగప్ప, నందవరం వీరేష , బొన్నూరు అంజి, ఆర్టీసీ నల్లన్న, సుందర్‌రాజు, వీధి పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వగరూరు కొనసాగుతున్న దస్తగిరితాత ఉరుసు ఉత్సవాలు

**మంత్రాలయం, అక్టోబరు05, ప్రభాతవార్త;**




మండలంలోని వగరూరు గ్రామంలో దస్తగిరితాత ఉరుసు ఆదివారం జరిగాయి. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ నాయకులు ఎన్.రఘునాథ్‌రెడ్డి, యువ నాయకులు ఎన్.రాజారెడ్డి పాల్గొన్నారు. దస్తగిరితాత దర్గా వద్ద ఫాతేహాల్ నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాగమ్మ గారి కుమారులు పవన్, గోపాల్, వీరారెడ్డి, లింగప్ప, ఎస్ఎంసీ చైర్మన్ చిన్నన్న, రాకేష్‌రెడ్డి యూత్, టీడీపీ, ఐటీడీపీ అనుబంధ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఆర్‌ఎస్‌ఎస్ 100 సంవత్సరాల ప్రస్థానం విజయవంతం

**: ఆత్మకూరులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాలు : దేశ వ్యాప్తంగా వైభవంగా శతాబ్ది ఉత్సవాలు : ఆర్ఎస్ఎస్ కర్నూలు, నంద్యాల విభాగ్ ప్రచారక్ సురే ంద్ర : ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ కార్యకర్త డాక్టర్ రంగసాయి**

**ఆత్మకూరు,అక్టోబర్ 05,ప్రభాతవార్త:**



ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రస్థానం పురస్కరించుకోని దేశ వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్‌యార్డులో జరిగిన శతాబ్ది ఉత్సవాలకు ఆర్ఎస్ఎస్ కర్నూలు – నంద్యాల విభాగ్ ప్రచారక్ సురేంద్ర పట్టణ ఆర్ఎస్ఎస్ జేష్ఠ కార్యకర్త డాక్టర్ రంగసాయిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా విభాగ ప్రచారక్ సురేంద్ర మాట్లాడుతూ 1925 అక్టోబర్ 25న విజయదశమి రోజున డాక్టర్ హేడ్గేవార్ ఆర్ఎస్ఎస్‌ను స్థాపించి అప్పటి నుంచి నిరంతరాయంగా దేశ భక్తికి సామాజిక సమగ్రతను ప్రపంచానికి విస్తరిస్తూ విపతుల నుంచి ప్రజలను రక్షిస్తూ భారతదేశ సంస్కృతి సంప్రదాయలను కాపాడారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వాసుదేవారెడ్డి, బాణాల లక్ష్మినారాయణ, మారం బానుమూర్తి, మహేష్, పాల్గోన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**ఆదోని రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**



అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపలను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని గణేకల్లు గ్రామంలో అధిక వర్షానికి పంట దెబ్బతిని నష్టపోయిన పొలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం అధికంగా వర్షాలు కురవడంతో పత్తి మరియు వేరుశనగ లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు నష్టం తీసుకొచ్చాయని రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ అక్టోబర్ 6 తేదీన (సోమవారం) తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న సిఐటియు మండల కార్యదర్శి బి వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విరుపాక్షి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధన కోసం పోరాటం చేద్దాం

**– డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్**

**ఆదోనిలీగల్, అక్టోబరు05, ప్రభాతవార్త;**




ఆదోని జిల్లా సాధనకై పోరాటం చేద్దామని డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు వీరేష్, బీసీ నాయకులు సాయిబాబా, రాజేశ్వరరావు, గంగపుత్ర సంఘం నాయకులు ప్రకాష్, దీపక్, విద్యార్థి సంఘాల నాయకులు బాలు, బీడీఎస్ఎఫ్ నాయకులు రమేష్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా ప్రాంతమైతే అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతం ప్రజలు వంద కి.మీ. దూరంలో ఉన్న కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదోని జిల్లా సాధన కోసం పట్టుదలతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఆదోని నియోజకవర్గంలోని ప్రతి గ్రామ, వార్డు ప్రజలకు వివరించి వారిని సమీకరించి అధికారులకు వినతి పత్రాలు అందంచడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పీడీఎస్‌యూ నాయులు సోమశేఖర్, ఎన్‌జీవోస్ ఉషారాణి, మహిళ న్యాయవాది లలిత, ఆదోని జిల్లా సమితి నరేంద్రయాదవ్, పరమేష్, మానవ హక్కుల వేదిక యూజీ శ్రీనివాసులు, ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ ఎ.నూర్‌అహ్మద్, దళిత సంఘాల తరపున కుంకనూరు వీరేష్, జేబీ రంగన్న, దివ్యాంగుల సంఘం నాయకులు వెంకటేష్, బీఎస్పీ రామలింగ, ఎమ్మిగనూరు నుంచి డాక్టర్ గణేష్, స్వామిదాస్, బతకన్న, టీచర్ నాగన్న పాల్గొన్నారు.

## ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**– ఐద్వా మండల కార్యదర్శి షేకున్‌బీ పిలుపు**

**ఆలూరు, అక్టోబరు05, ప్రభాతవార్త;**

అఖీల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి షేకున్‌బీ అన్నారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవనంలో ఐద్వా మండల స్థాయి సమావేశం గౌసియాబీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా షేకున్‌బీ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి ఐద్వా రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. మద్యపానం నిషేధించాలని, అత్యాచారాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని, డ్వాక్రా, చిన్న తరహా మహిళా వ్యాపారులకు చేయూతనివ్వాలన్నారు. ఈనెల 7న కర్నూలులో 12వ ఐద్వా జిల్లా మహాసభలను మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా సంఘాల నాయకురాళ్లు భారతి, తిక్కమ్మ పాల్గొన్నారు.




## గూగులు అడ్డుకునేందుకు వైసీపీ మాస్టర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్..!

**కర్నూల్ హాస్పిటల్, అక్టోబరు05, ప్రభాతవార్త;**



ఆంధ్రప్రదేశ్ను గ్లోబల్ మ్యాప్ పై నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రపంచ ప్రఖ్యా తకంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తుంది. .. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావాలి, తద్వారా రాష్ట్రాభివృద్ధిని చేయాలని శ్రీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వాటిని అడ్డుకోవడమే పనిగా వైసీపీ వ్యవహరిస్తుంది. మొన్న రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవడానికి వచ్చిన టీసీఎస్ ను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు పావులు కదిపారు. టీసీఎస్ స్థాపనకు ప్రభుత్వం ఎకరా 99 పైసలకే భూమి కేటాయిస్తే దానిపై హైకోర్టుకి వెళ్ళి చివాట్లు తినింది... నేడు టీసీఎస్ భవన కట్టడం పూర్తి అయ్యింది. త్వరలో సంస్థ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది... నేడు అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విశాఖకు మరో ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ను రప్పించడానికి మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ఐటి శాఖ అహర్నిశలు కష్టపడింది... చివరకు 6 బిలియన్ డాలర్ల (రూ.5055 వేల కోట్లు) పెట్టుబడితో, అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ముందుకొచ్చింది. .. భీమిలి నియోజకవర్గం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రైతుల నుంచి భూములు సేకరించి 200 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. .. మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు రూ.17 లక్షలు తొలుత ప్రకటించినా రైతుల విజ్ఞప్తి మేరకు ఎకరాకు మరో రూ.2.55 లక్షలు పెంచి ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. .. పెంచిన దానితో కలిపి మార్కెట్ ధర రూ.19.55 లక్షలకు అంటే భూసేకరణ చట్టం ప్రకారం 2.5 రెట్లు పరిహారంగా ప్రభుత్వం ఇచ్చేందుకు పెద్ద మనస్సుతో ముందుకు వచ్చింది... భూసేకరణకు ఇబ్బందులు తొలగిపోయాయని, త్వరలో గూగుల్ భావిస్తున్న తరుణంలో రైతుల ముసుగులో వైసీపీ నేతలు కోర్టులో కేసులు వేశారు... వైసీపీ నేతలు వారి బినామీ పేర్లపై ఉన్న భూమిని కాపాడుకోవడంతో పాటు విశాఖకు గూగుల్ సంస్థ వస్తే రాష్ట్రాభివృద్ధిని ఆపడం ఇక ఎవరి తరం కాదని భావించి అడ్డుకునే ప్రయత్నం మొదలు పెట్టారు... ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి, భీమిలి మండలాల పరిధిలో జగన్ హయాంలోనే కొందరు వైసీపీ నేతలు, వైసీపీ సన్నిహిత ఐఎఎస్ అధికారులు బినామీల పేర్లతో పెద్ద ఎత్తున డీ పట్టా భూములు కొనుగోలు చేశారు... ఐదేళ్లు వైసీపీతో అంటకాగి కీలక పోస్టులో పనిచేసిన ఓ ఐఎఎస్ అధికారి కొందరు బినామీలతో 300 ఎకరాల్లో పాగా వేశారు... ఉత్తరాంధ్ర వైసీపీ పెద్దలు కూడా తమ బినామీల పేర్లతో ఎస్సీలకు చెందిన డి పట్టాలు 100 ఎకరాలు కొనుగోలు చేసి ఒప్పందాలు చేసుకున్నారు... ప్రస్తుతం గూగుల్ సంస్థకు ప్రభుత్వం కేటాయించాలనుకున్న భూమి కూడా అవే కావడంతో వైసీపీ బినామీలు గూగుల్ను అడ్డుకునేందుకు కోర్టుకెక్కారు. .. చనిపోయిన ఓ రైతు పేరుతో కేసు వేయడంతో వైసీపీ కుట్ర బట్టబయలైంది. .. వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు. .. ప్రజల ఆశీర్వాదం, భవిష్యత్ తరాల ఆకాంక్షలతో రాష్ట్రం ముందుకు వెళ్తుంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును, రాష్ట్ర ప్రగతిని ఎవ్వరూ అడ్డుకోలేరు... గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సంచర్ రాకతో ఐటీ హబ్ విశాఖ వెలగనుంది... వైకాపా ఇదే తీరుతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకొంటూ పోతే ఆ పార్టీ కి పుట్టగతులు యుండవు... ప్రజలు అమాయకులు కారు. విజ్ఞులు. అన్ని గమనిస్తూనే యుంటారు. సరి అయిన సమయంలో సరి అయిన గుణ పాఠం చెబుతారు.

# సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌తో ప్రజలకు మేలు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**



సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌తో రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షుడు ముమ్మడి నాగకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని సంతజూటూరు గ్రామంలో ఆదివారం సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్య క్రమం నిర్వహించారు. ముందుగా జిఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. ఈసందర భ్ంగా టిడిపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం తగ్గించేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి కుటుంబం గణనీయమైన ఆదా చేసుకోగలిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో సాధారణ ప్రజలు ఆర్థికంగా లబ్దిపొందుతారని పేద, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. జిఎస్టీ తగ్గింపు వల్ల అనేక రకాల వస్తువులను ప్రజలు తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చన్నారు. మండల అభివృద్ధికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యేకు అన్నివర్గాల ప్రజలు తోడుగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సాయిబాబా రెడ్డి, చందనపు చెరువు అధ్యక్షుడు రామలింగారెడ్డి, అలిషం జగదీశ్వర్‌గౌడ్, చాంద్‌బాషా, పాల నాగిరెడ్డి, మౌలిషు, మాజీ సర్పంచ్ సత్యరాజు, స్వామిరెడ్డి శ్రీను, మోక్షేశ్వర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు, నామ తిరుపాలయ్య, తుమ్మల వేణు, పొదుపులక్ష్మి గ్రూప్ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబునాయుడు మాటిస్తే .. నెరవేర్చి తీరుతారు..

**– ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ఆటో డ్రైవర్లకు ఓ వరం...**

**– టీడీపీ సీనియర్ నాయకులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి**

**గడివేముల, అక్టోబరు05, ప్రభాతవార్త;**



రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనే సంకల్పంతో చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఆటో, ట్యాక్సీ, డ్రైవర్లకు ఆర్థిక తోడ్పాటును సీఎం చంద్రబాబునాయుడు శనివారంనాడు లాంఛనంగా ప్రారంభించి ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవా కార్యక్రమం అర్హులైన ప్రతిఒక్క ఆటో డ్రైవర్‌లకు వారి అకౌంట్లలో రూ.15 వేలు జమ చేశారన్నారు. గడివేముల మండలంలోని 223 మంది ఆటో డ్రైవర్లకు వారి ఖఖతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున 33 లక్షల 45 వేల రూపాయలను మండలంలోని ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకం అమలు ద్వారా తక్కువ ఆదాయం ఉండే కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంతోపాటు వారి జీవన ప్రయాణాన్ని మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరవ వెంకటరెడ్డికు ఆటో డ్రైవర్ల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఛలో విజయవాడ

**కర్నూలు విద్య. అక్టోబర్ 5, ప్రభాతవార్తః**



ఉదో ్యగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికై అక్టోబర్ 7న ఫ్యాప్టో ఆధ ్వర్యంలో జరిగే ఛలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయు పిలుపునిచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉదో ్యగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు సంబంధించి మెరుగైన పిఆర్సీని అమలుచేస్తామని రూ.30 కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లిస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఆర్థికపరమైన అంశాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోనందుకు నిరసనగా అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్‌లో వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి ఎస్టీయు నాయకులు, కార్యకర్తలు ఫ్యాప్టో సంఘాల నాయకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదరు ్శలు ఎస్ గోకారి, టికె జనార్ధన్,రాష్ట్ర పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సలాంఖాన్ ఎస్టీయు భవన్ నందు తృతీయ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఈ షణ్ముమూర్తి, హెచ్ తిమ్మన్నలు హాజరయ్యారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి 15 నెలల కావస్తున్నఆర్థికపరమైన అంశాలపై ఉద్యోగ సంఘాలను కనీసం చర్చలకు పిలిచి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి దృష్టిపారించలేదన్నారు. ఈకార ్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల బలిజలకు శ్రీశైల పాలకమండలిలో ఘోర అన్యాయం..!?

**: కూటమి ప్రభుత్వం బలిజలనున పూర్తిగా విస్మరించిందని ఆవేదన**

**నంద్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :**

నంద్యాల జిల్లా బలిజ సంఘీయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం దేవస్థానం పాలకమండలి నియామకాల్లో జిల్లా బలిజ సమాజానికి ఒక్క స్థానం ఇవ్వకపోవడం పెద్ద అన్యాయమని వారు మండిపడుతున్నారు. జిల్లాలో బలిజ సంఘీయులు అన్ని రాజకీయపార్టీలో టిడిపి, జనసేన, బిజెపిలలో చురుకుగా వ్యవహరిస్తూ కూటమి విజయంలో కీలకపాత్ర పోషించినా, పాలకమండలి స్థానాల విషయంలో మాత్రం వారిని పూర్తిగా ప్రక్కన బెట్టారని ఆరోపిస్తున్నారు. గెలుపు సమయంలో బలిజల ఓట్లు కావాలి, కాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ప్రాతినిధ్యం కనబడకపోవడం విచారకరం. ఇది రాజకీయ అన్యాయం కాదా అని బలిజ నాయకులు ప్రశ్నిస్తున్నారు. నంద్యాల జిల్లాలో బలిజ సమాజం ఎన్నో సంవత్స రాలుగా సామాజిక, రాజకీయ రంగాల్లో మద్దతు అందిస్తూ వస్తోంది. కానీ ఆ విశ్వాసానికి ప్రతిఫలంగా ఇప్పుడు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం బలిజల పట్ల చేసిన నిర్లక్ష్యం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ అన్యాయాన్ని సరిదిద్దాలి. బలిజ సమాజానికి గౌరవప్రదమైన ప్రాతినిధ్యం ఇవ్వాలి. లేకపోతే భవిష్యత్‌లో బలిజ ఓట్లు నిర్ణయాత్మకంగా మారతాయి. జిల్లా రాజకీయవర్గాల్లోను ఈ విషయం చర్చినీయాంశంగా మారింది. శ్రీశైలం పాలకమండలిలో నంద్యాల జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వకపోవడమే కాదు. బలిజ సమాజాన్ని పూర్తిగా ప్రక్కన పెట్టడం రాజకయంగా పెద్ద తప్పిదమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బలిజల ఓట్లు అవసరం , కాని పదవులు ఇతరులకు ఇదేనా న్యాయం.

# మండల టాపర్ కు ఘన సన్మానం

**మంత్రాలయం, అక్టోబర్ 5,ప్రభాతవార్త:**

గత సంవత్స్నర జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాపర్ గా వచ్చిన తలారి గీతాంజలిని మండల విద్యాధికారి రాఘన్న ఏ పి టి ఎఫ్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. రచ్చుమర్రి గ్రామానికి చెందిన రఘువీర్ నాయుడు, సుమలత ల కుమార్తె అయిన గీతాంజలి రచ్చుమర్రి మోడల్ స్కూల్ లో చదువుతూ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అందరిలో ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఇందుకు గాను ఏ పి టి ఎఫ్ అధ్యక్షతన ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.విద్యార్థినిని శాలువా, మూమెంటో తో పాటు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.



# జంగమహేశ్వర సంక్షేమ సంఘ రాష్ట్ర కమిటీ ఏర్పాటు

**కర్నూలు విద్య, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**



జంగమహేశ్వర సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీని ఆదివారం కర్నూలు కేంద్రంగా రాష్ట్ర జంగమ మహేశ్వరులు ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా జేపి మల్లికార్జునయ్య కర్నూలు, కార్యదర్శిగా ఆలుకూరు మఠం విజయకుమార్ అదోని, ట్రెజరర్‌గా నంద్యాల జగదీష్, గౌరవ అధ్యక్షులుగా చెన్న బసవని, కెవి నాగేశ్వరయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రా ష్ట్ర నలుమూలల నుండి వచ్చిన వందలాది మంది జంగం మహేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర భ్ంగా అతిథులు రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు జేఎల్పి శాస్త్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జంగ మహేశ్వర్లు తీరని అన్యాయం జరుగుతూ ఉందని ప్రభుత్వం నుండి రావాల్సిన లబ్ది కూడ ఇతర కులాల వాళ్లు పొందుతున్నారని అలాగే ఈపర్యాయం శ్రీశైలం ట్రస్ట్‌బోర్డులో కూడ జంగంలకు ఒకస్థానం కూడ కేటాయించకపోవడం చాల దురదృష్టకరమని ఈవిషయంపై కచ్చితంగా రాష్ట్ర సంఘాలు పోరాడాలని నిర్ణయించారు. కార్యక్రమంలో కర్నూలు నగర అధ్యక్షులు మల్లేశ్వరయ్య, కార్యదర్శి చంద్రశేఖరయ్య, జిల్లా అధ్యక్షులు విశేశ్వరయ్య, కార్యదర్శి ఎంపిడి బసవరాజు, నాయకులు మల్లికార్జున, బసయ్య, గంగాధర్‌శెట్టి, రాష్ట్ర అర్చక కార్యదర్శి చిటా ్యల బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో లౌకికత్వం, సామ్యవాదం పదాలను తొలగిస్తే సహించం

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**



భారత రాజ్యాంగ పరిరక్షణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం, క్రైస్తవ మైనార్టీల కర్తవ్యమని రాజ్యాగం నుండి లౌకిక సామ్యవాదం పదాలను తొలగిస్తే సహించబోమని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం, క్రైస్తవ మైనార్టీ సంఘాల నాయకులు అల్ ఇండియా బహుజన సమాజ్‌వాది పార్టీ జిల్లా నాయకులు న్యాయవాది సాంబశివుడు హెచ్చరించారు. ఆళ్లగడ్డ పట్టణంలో అల్ ఇండియా సమాజ్‌వాది పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు జివి సుబ్బయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు అవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ ఇండియా సమాజ్‌వాది పార్టీ జిల్లా నాయకులు, న్యాయవాది సాంబశివుడు హాజరయి మాట్లాడుతూ అక్టోబర్ 9న మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి సందర భ్ంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం, క్రైస్తవ మైనార్టీ సోదరులంతా హాజరయి రాజ్యాంగ పరిరక్షణకు తమవంతు గళం వినిపించాలని పిలుపునిచ్చారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముసి ్లం, క్రైస్తవ మైనార్టీ సంఘాల నాయకులు తమతో కలిసి రావాలని కోరారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ నాయకులు బీరువాల బాషా, అఖిల భారత రజక సంఘం నాయకుడు అమడాల రామన్న, మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం నాయకులు ఓబులేసు, కరుణాకర్‌లు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షన ప్రతిఒక్కరి బాధ్యతని రాజ్యాంగ ఉల్లంఘనను ఎటువంటి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు.

# 7న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

**నందికొట్కూరు,అక్టోబరు 5,ప్రభాతవార్త:**



సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 7న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నందికొట్కూరు డివిజన్ ఫ్యాప్టో నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఛలో విజయవాడ కార్యక్రమానికి సంభంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు 12వ పిఆర్సీ కమీషన్ తక్షణమే అమలు చేయాలని, అలాగే మధ్యంతర భృతి 30శాతం ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సెంట్రల్ మెమో 57 ప్రకారం 203 డియస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2022వ సంవత్స రంనుంచి పెండింగ్‌లో సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెండింగ్ నాలుగు డిఏలను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిషష్కారించి పదోన్నతుల ప్రక్రియను కొనసాగించాలని, ఉపాధ్యాయులపై నున్న యాప్‌ల భారాన్ని తగ్గించాలని, హెల్త్‌కార్డుల ద్వారా కార్పోరేట్ ఆసుపత్రులలో అన్ని రకాల మెరుగైన ఉచిత వైద్య సేవలను అంధించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముర్తుజావలి, ఆంజినేయులు, వాసు, హాబీబుల్లా, పుల్లయ్య, నాగస్వామి, తిరుమలయ్య, రంగస్వామి, గోవిందు, జగదీష్, రాముడు, వెంకటేశులు, హుస్సేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపంరెడ్డి మృతి బాధాకరం

**– నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ**

**గడివేముల, అక్టోబరు 5, ప్రభాతవార్త;**

మండలంలోని కొరటమద్ది గ్రామ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి తండ్రి మాజీ సర్పంచ్ తిరుపంరెడ్డి(75) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి శనివారం కొరటమద్ది గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు తిరుపంరెడ్డి గ్రామానికి ఎంతో సేవ చేసి అభివృద్ధి చేశాడని తెలిపారు.

# చంద్రబాబుతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**: టిడిపి నేత నరవ**

**పెద్దకడబూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**



ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి 15000 వేలు చొప్పున ఆర్థిక సాయం చేయడంతో ఆదివారం మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో టిడిపి నేత నరవ రమకాంత్ రెడ్డి గ్రామ టిడిపి అధ్యక్షులు వీరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాదిన్నర కాలంలోనే అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు మేనిఫెస్టో లో చెప్పని హామీలను కూడా అమలు చేశాడన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఎంతో భరోసా ఇస్తుందన్నారు భవిష్యత్తులో ఆటో డ్రైవర్లకు సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు ఆటో డ్రైవర్లు అంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు సిద్ధప్ప మీసేవ ఆంజనేయులు నీటి సంఘం అధ్యక్షులు సి నారాయణ చంద్ర శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7వతేదిన జరిగే ఫ్యాప్టో రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయండి

**: ఎఫిటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్**

**ఆత్మకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**




ఈనెల 7వతేదిన విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాని జయప్రదం చేయాలని ఎఫిటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్, జిల్లా సహాయ అధ్యక్షులు ఎన్ఎస్.ఉమ్మర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ధర్నాకు సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు అవుతున్నప్పటికి ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబందించిన ఆర్థిక పరమైన అంశాలతో ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దసరా పండుగ కానుకగా డిఏ ప్రకటిస్తారని రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులు ఆశించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లి వారిని తీవ్ర అసంతృప్తికి గురి చేసిందన్నారు. 12వ పిఆర్‌సి కమీషన్‌ను తక్షణమే నియమించి నివేదిక సమర్పించేలోగా మధ్యంతర భృతి 30శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు 57ను అమలు పరిచి 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విదానం అమలు చేసి పెండింగ్‌లో ఉన్న 4 డిఏలను తక్షణమే చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు. 11వ పిఆర్‌సి బకాయిలను సంబందిత సెలవుల బిల్లులను చెల్లించలేక ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా విజయవాడలో ధర్నా చౌక్‌లో జరిగే ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి కార్యక్రమాని విజయవంతం చేసే విదంగా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఫిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు విధుభూషన్, అబ్దుల్‌వహీద్, సుబ్రమణ్యం, దాసు, రామాంజినేయులు, శివప్రసాద్, శంకర్‌రెడ్డి, కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



**ఆదోని, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**

ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల, కార్యదర్శి మేఘనాథ్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక చిన్మయ విద్యాలయంలో వారి విలేకరులతో మాట్లాడుతూ ఆదోని పట్టణానికి చెందిన , బీటెక్ చదివేందుకు రంగముని, సంధ్య ల కుమారుడు నవీన్ కు రూ.16750, నగదు అందజేయడం జరిగిందని తెలిపారు. చదువుపై ఎంతో ఆసక్తి కలిగి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న విషయం విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకురావడంతో రోటరీ క్లబ్ సభ్యులందరూ వెంటనే స్పందించి వారికి మొత్తం రూ. 16750 సహాయంగా అందజేయడం జరిగిందని అన్నారు. రోటరీ క్లబ్ ద్వారా సామాజిక సేవలతో పాటు విద్యార్థులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలను, ఉచిత మెడికల్ క్యాంపులు లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి యేటా నిర్వహించే జోనల్ స్థాయి త్వరలోనే ఆదోని డివిజన్ స్థాయి ఇండోర్, అవుట్ డోర్ క్రీడ పోటీలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు శ్రీధర్ రెడ్డి, విట్ట మురళి, రాయచోటి సుబ్బయ్య, సునీల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వినోద్ జైన్, ప్రశాంత్ గాంధీ, ఇతేష్, సందీప్ రెడ్డి, కౌశిక్, సాబీర్, రాజేష్, హుస్సేన్ భాష పాల్గొన్నారు.

# వాల్మీకి మహార్షి జయంతిని జయప్రదం చేయండి

**వెల్దుర్తి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**



ఈనెల7న జరుపుకోనున్న ఆదిగురువు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జయప్రదం చేయాలని వాల్మీకి సంక్షేమసంఘం వెల్దుర్తి మండల అధ్యక్షులు వి.యం.గోపినాథ్‌నాయుడు వాల్మీకులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో గోపినాథ్‌నాయుడు మాట్లాడుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఈ జయంతి వేడుకలు జరుగుతాయన్నారు.వాల్మీకి రామాయణం వంటి మహాగ్రంథంను రచించి మానవజాతికి ఎన్నో గొప్ప విషయాలను తెలిపారన్నారు.మండలంలోని అన్ని గ్రామాల వాల్మీకులంతా ఈ వేడుకలకు రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో వన్యప్రానుల వారోత్సవాలపై.. పర్యటకులకు అవగాహన

: విద్యార్ధులకు పర్యావరణంపై అటవీశాఖ ఆధ్వర్యంలో సలహాలు
: బైర్లూటి ఏకోటూరిజంలో జంగిల్ సఫారితో నల్లమల ప్రకృతి
: పర్యావరణం, పెద్దపులి, అడవి సంపదపై ప్రత్యేక చొరవ
: ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్‌లో కొనసాగుతున్న వారోత్సవాలు
: ఎన్ఎస్‌టిఆర్ నంద్యాల సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ రాకతో విస్తృతంగా కార్యక్రమాలు






**ఆత్మకూరు, అక్టోబర్05, ప్రభాతవార్త:**
శ్రీశైలం – నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారన్యంలో ఎన్ఎస్‌టిఆర్ పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో వన్యప్రానుల సంరక్షణపై ఈనెల 2వతేదినుంచి 8వతేది వరకు జరిగే వన్యప్రానుల వారోత్సవాలపై ఆదివారం ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి, నాగులూటి, ఆత్మకూరు రేంజ్‌ల పరిధిలో ఏకోటూరిజం సమీపంలో విద్యార్థీనీ, విద్యార్థులకు, పర్యటకులకు వారోత్స వాలపై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థీనీలకు టూరిజం సఫారి ద్వారా నల్లమల ప్రకృతి అందాలు చూపించి అడవిలో వన్యప్రానులపై పలు విషయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావో ఆదేశాలతో నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానుల సంరక్షణ, అడవిసంపద పర్యావరణంపై వారోత్స వాలను నిర్వహించడం జరుగుతుందని నాగులూటి, ఆత్మకూరు ఎఫ్ఎస్ఓలు మహెబుబ్‌బాషా, జ్యోతిస్వరూప్, మల్లేనాథ్‌లు గత 3 రోజుల నుంచి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పాఠశాలలు, కళాశాలలో, విద్యార్తీనీ, విద్యార్థులకు ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరికి వన్యప్రానుల చట్టాలపై అవగాహనలు కల్పిస్తూ నల్లమల అటవీ సమీప ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు చట్టాలపై అవగాహన కల్పించుకునే విదంగా ముందుండాలని వివరించారు. ఎన్ఎస్‌టిఆర్ పీల్డ్ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ రాకతో మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, ఆత్మకూరు డివిజన్‌ల పరిధిలో వారోత్స వాలు చేపట్టడంపై పర్యావరణ, వన్యప్రాని ప్రేమికులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓలు రాంబాబు, కృష్ణకాంత్, ప్రొటెక్షన్ వాచ్చర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

# ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్‌లో కార్డెన్ సెర్చ్‌తో.. విస్తృత దాడులు..!

: సరైన ధృవపత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలు, 2లారీలు, 30లీటర్ల సారా స్వాధీనం
: శాంతి భద్రతాల పరిరక్షణ చట్ట వ్యతిరేక కార్యకలపాలను అరికట్టే విదంగా పోలీసుల ఉక్కుపాదం
: ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్
: శాంతి భద్రతలో పరిరక్షణలో నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం
: జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో ఆపరేషన్





**ఆత్మకూరు, అక్టోబర్05, ప్రభాతవార్త:**
శాంతి భద్రత పరిరక్షణ చట్ట వ్యతిరేక కార్యకలపాలను నియంత్రించే విదంగా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ పరిధిలో ఆదివారం కార్డెన్ సెర్చ్ ఆఫరేషన్‌ను ప్రారంభించారు. ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని లక్ష్మినగర్‌తో పాటు పలు కాలనీలలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులో 2 లారీలు, సరైన రికార్డులు లేని 16మోటర్ సైకిళ్ల, 30లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు అర్బన్ సిఐ రాము మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో డివిజన్ పరిధిలో అనుమానిత ఇళ్లలో దాడులు నిర్వహించడం జరిగిందని వివరించారు. నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా ఎస్ఐ మల్లికార్జునతో పాటు తెల్లవారు జాము నుంచి కార్డెన్ సెర్చ్ నిర్వహించి న్నటు తెలిపారు. తనీఖీలతో పాటు ప్రజలతో సమావేశం నిర్వహించి నేర నియంత్రణ కార్యకలపాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో విస్తృతంగా ప్రజలకు సేవలు అందించే విదంగా పోలీసుశాఖ పనిచేస్తుందని అన్నారు. సమాజంలో జరిగే నేరాలపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చే విదంగా ముందుకు రావాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్ ఆఫరేషన్‌లు విజయవంతంగా కొనసాగుతు న్నాయని వివరించారు. ఈ దాడులో నందికొట్కూరు, ఆత్మకూరు, జూపాడు బంగ్లా పోలీస్ సిబ్బంది, పాల్గోన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేం

: నూతన అంబేద్కర్ విగ్రహా అవిష్కరణలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**పెద్దకడబూరు అక్టోబర్ 5 ప్రభాతవార్త :**
భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువ లేమని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలో కల్లుకుంట గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బాల నాగిరెడ్డికి స్టేట్ కౌన్సిల్ సభ్యులు పురుషోత్తమ రెడ్డికి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు స్థానిక వైసిపి నాయకులు అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లుకుంట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని ఆయన కృషి వల్లే దళితులు చట్టసభలకు వస్తున్నారన్నారు దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎంతో కష్టపడి భారత రాజ్యాంగాన్ని రచించాడని కొనియాడారు ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగ ఫలాలు దక్కుతాయి అన్నారు ఆయన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ వైసిపి నాయకులు సత్య విజయ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన రాష్ట్ర స్థాయి.. జల క్రీడలు



**కర్నూలు హాస్పిటల్ అక్టోబర్ 5 ప్రభాతవార్త :**
గార్గేయపురం కర్నూలు సిటీ ఫారెస్ట్ చెరువు నందు గత రెండు రోజులుగా నిర్వహించిన 4 వ రాష్ట్ర స్థాయి కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ విద్యా, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, రాష్ట్ర కెనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బలరాం నాయుడు లు ముఖ్య అతిథిలుగా హాజరై గెలపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్రం మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్పోర్ట్స్ కొట్టాను మూడు శాతం కు పెంచి అమలు చేసిందని గుర్తు చేశారు. తన వంతు క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. క్రీడల నిర్వహణకు రాష్ట్రస్థాయిలో కర్నూలుకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. అనంతరం బలరాం నాయుడు మాట్లాడుతూ కర్నూలులో మొట్ట మొదటిసారిగా రాష్ట్ర స్థాయి వాటర్ స్పోర్ట్స్ ను నిర్వహించి విజయవంతం చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కెనోయింగ్ అండ్ కయాకింగ్ సంఘం వ్యవస్థాపకుడు శివారెడ్డి, ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ సెక్రెటరీ మంచికంటి అవినాష్, రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, జిల్లా స్కేటింగ్ సంఘం సునీల్ కుమార్, జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని.. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**కర్నూలు అక్టోబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# రాజకీయాల్లో సంచలనం సృష్టించబోతున్న.. బిజెపి..!

- స్థానిక సంస్థల్లో సత్తా చాటనున్న కమలం
- సేవా, పఖ్వాడ్‌తో జిల్లా వ్యాప్తంగా బలోపేతం
- సేవా కార్యక్రమాలతో అందరి దృష్టిని ఆకర్షరించిన జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు
- ప్రధాని మోదీ అభివృద్ధి గడప,గడపకు నంద్యాల



**నంద్యాల, అక్టోబర్ 5,ప్రభాతవార్త ప్రతినిధి**
దేశవ్యాపంగా రాజకీయాల్లో బిజెపి సంచలనం సృష్టించబోతుంది. ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలుదేశ, రాష్ట్ర రాజకీయాలు మారబోతున్నాయి. రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే నంద్యాలజిల్లాలో బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు ఆధ్వర్యంలో కమలదళం సంచలనం సృష్టించడానికి సిద్దమైంది. స్థానిక సంస్థల్లో సత్తా చాటడానికి రంగం సిద్ధం చేసుకుంది. ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా గత 16రోజులు చేసిన సేవలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాజకీయాల్లో నాయకులు ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి అధిస్టానం చెప్పిన పనులు తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకునే వారు. సేవ చేయాలనే తలంపు ఒక్క బిజెపి పార్టీలోనే అన్న నిజం ప్రజలు గుర్తించే విధంగా కమలదళం నిబద్దతతో చేసిన పనిని ప్రజలు హర్షిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వరకు సేవా పఖ్వాడ్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణ, శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తల్లో జోష్ నింపుతూ సేవా కార్యక్రమాల్లో విజయం సాధించారు. ప్రధానం దేవాలయాల్లో అభిరుచి మధు స్వయంగా చీపురుపట్టి దేవాలయ పరిసరాల్లో చీపురుతో కసువు ఊడ్చి నీరుచల్లి ఆలయం గోడలు, గోపురాల శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేసి అన్నప్రసాద వితరణ చేశారు. మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. జిల్లాలో పర్యటించిన అన్ని ప్రాంతాల్లో ఒకరి ప్రాణం నిలవడానికి మరొకరు రక్తదానం చేస్తే ప్రాణాలు నిలబెట్టిన వరమని గ్రహించి ముందుగా అభిరుచి మధు రక్తదానంచేసి పలువురికి ఆదర్శంగా నిలవడంతో కార్యకర్తలు, ప్రజలు స్వచ్చంధంగా రక్తదానం చేశారు. గోశాలలో ఉన్న గోమాతలను నీటితో స్నానం చేయించి, పేడ చెత్తాచెదారాన్ని తొలగించారు. చెంచులు అధికంగా నివసించే ప్రదేశాల్లో పర్యటించిన సమయంలో భారీ వర్షం పడుతున్నా, అక్కడ సరైన వసతులు, కాల్వలు, చెత్తాచెదారం అధికంగా ఉండటంతో వర్షాన్ని లెక్కచేయకుండ ఆయన వెంట వచ్చిన వారితో కలిసి శ్రమదానం చేయడంతో గ్రామస్తులు సైతం ఆయనతో చేతులు కలిపారు. ప్రజల జీవనాధారణానికి వాతావరణం, గాలి ముఖ్యం కావడంతో అమ్మపేరిట జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటారు. దేశప్రజలకు ప్రధాని నరేంద్రమోదీ జిఎస్‌టి రూపంలో ప్రజలకు అందించిన పెద్దపండుగను ప్రజలందరికీ తెలిసే విధంగా గడపగడపకు వెళ్లి జిఎస్‌టి తగ్గించడం వల్ల నిత్యావసర వస్తువుల తగ్గుదలను వివరించారు. ప్రతి పేదవారికి జిఎస్‌టి తగ్గించడం వల్ల దాదాపు రూ. 2వేలు ఆదా అవుతున్న విషయాన్ని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇండియావైపు చూసే విధంగా ప్రదాని తీసుకునే నిర్ణయాలు ప్రజలందరు హర్షిస్తున్నారు. ఆపరేషన్ సింధూర్‌తో అన్నిదేశాలు ఇండియావైపు చూసే విధంగా చేశారన్నారు. అగ్రరాజ్యం అమెరికా భారత్‌పై వేసిన సుంకాలకు అదరక, బెదరక భారతీయుల ఆనందమే నా ఆనందం అని క్లిష్టపరిస్థితుల్లో ఉన్నా ప్రజల శ్రేయస్సే ముఖ్యమని అభివృద్ధి అజెండగా ముందుకు సాగుతున్నామని స్పష్ట ంచేశారు. ఈనేపథ్యలో నంద్యాల జిల్లాలో బిజెపి చాలా వెనుకబడ్డ స్థితిలో ఆపద్బాందవుడిలా అభిరుచిమధు పార్టీలో కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టంతో బిజెపి అంచెలంచెలుగా బలోపేతం చేస్తూ వచ్చారు. పట్టణ గ్రామణ స్థాయిలో ఎన్నికల ముందు ఊరూరు తిరుగుతూ అలుపెరగని పోరాట యోధుడిలా ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ వచ్చారు .ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ముందుకు నడిచారు. అభిరుచి మధు చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించి పార్టీ పగ్గాలు ఇచ్చాంది. పార్టీ తనపై పెట్టిన భారీ నమ్మకాన్ని వమ్ముచేయకుండ అప్పట్లో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నంద్యాలలో కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి సత్తా చాటుకున్నారు. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షులుగా పివి.ఎన్.మాద్ పదవి చేపట్టడంతో రాయలసీమలో బిజెపి పట్టు సాధించేందుకు ఆయన మొదటగా నంద్యాలలో ర్యాలీ, కార్యకర్తల్లో జోష్ నింపుతూ స్థానిక సంస్థల్లో కూటమి ఒప్పందం ప్రకారం నంద్యాలలో బిజెపికి నేతలు సహకరించకపోయినా అధిష్టానం అండదండలతో పార్టీకి గుర్తింపు తెచ్చేదిశగా అభిరుచి మధు పావులు కదుపుతున్నారు. జిల్లావ్యాప్తంగా బూతుకమిటీలు ఏర్పాటుచేసి ప్రతి గ్రామంలో బిజెపి జెండా కనపడే విధంగా చేశారు. రాజకీయాల్లో పెను సంచలనానికి నాందిగా అభిరుచిమధు చాపక్రింద నీరులా రోజు రోజుకు పార్టీని బలోపేతం చేయడంతో కొందరు నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. మున్సిపల్‌ఎన్నికల్లో బిజెపి కేటాయించిన అభ్యర్థులను గెలిపించుకునే ధ్యేయంగా రాజకీయం చేయడంలో దిట్ట అనిపించుకున్నారు. దేశ వ్యాప్తంగా బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరగడం పార్టీలో పనిచేస్తున్న వారికి కలిసి వస్తుంది. దేశంలో బిజెపి అధికారంలో మరో 20ఏళ్లు ఉంటే ప్రపంచదేశాల మాదిరిగా అభివృద్ది చెందుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రి బీ.సి. జనార్ధన్‌రెడ్డి ని డా.సింధుశ్రీ కుటుంబ సభ్యులు



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**
శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలుగా నియమితులైన డాక్టర్.సింధుశ్రీ తన భర్త డా.జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రివర్యులు బీ.సి. జనార్ధన్‌రెడ్డిని బనగానపల్లెలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజక వర్గం నుండి పుణ్యక్షేత్రంలో సభ్యురాలుగా అవకాశం కల్పించి నందులకు వారు కూటమి ప్రభుత్వానికి, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# నీటి సమస్యను పరిష్కరించిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి

- టీడీపీ ఇన్‌చార్జికి కృతజ్ఞతలు తెలిపిన బుడగ జంగాల కాలనీవాసులు
- గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, అక్టోబరు05, ప్రభాతవార్త;**
బుడగ జంగాల కాలనీకి చిరకాల కోరిక నీటి సమస్యను మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరులు ఎన్.రఘునాథ్ పరిష్కరించారు. మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామంలోని బుడగ జంగాల కాలనీకి రూ.1.50 లక్షలతో రెండు నీటి బోర్లను వేయించి రెండు గుమ్మిలను స్థిరపరిచి దాదాపుగా 90 కుటుంబాల వారికి నీటి ఎద్దడి లేకుండా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరులు మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, మాధవరం సర్పంచ్‌ఇందిరమ్మ సమస్యను పరిష్కరించారు. అనంతరం ఆ కాలనీవాసులు మాట్లాడుతూ రోజు కూలీ ఊరూరు తిరిగి కూలీ చేసునే మాకు నీటి వసతి కల్పించిన రామిరెడ్డి కుటుంబానికి విధేయులుగా ఉంటామంటూ టీడీపీ ఇన్‌చార్జి వారి సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఏవైనా సమస్య ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇన్‌చార్జి ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, మంత్రాలయం మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కౌతాళం మడల నాయకులు సతీష్‌నాయుడు, ఐటీడీపీ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, రామలింగ, వేమిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు



**మంత్రాలయం, అక్టోబరు05, ప్రభాతవార్త;**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని ఆటో డ్రైవర్లు అందరూ తప్పకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. ప్రతి డ్రైవర్ యూనిఫాం ధరించాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్సు తప్పకుండా ఉండాలన్నారు. ఆటోలను పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయలన్నారు.

# బస్సు ఎక్కబోతు క్రిందపడడంతో వ్యక్తికి తీవ్రగాయాలు



**నందికొట్కూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త:**
పట్టణంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలో ఆత్మకూరు డిపో బసు ్స ఎక్కబోతు ప్రమాద వశాత్తు క్రిందపడడతో ఒ వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. ఆదివారం సాయంత్రం శేషన్న అనే వ్యక్తి తాడిపాడు గ్రామానికి వెళ్ళేందుకు ఆత్మకూరు డిపో బస్సు ఎక్కబోతు జారి బస్సుకింద పడ్డాడు బస్సు ముందుకు కదలడంతో అతని రెండు కాళ్ళపై బస్సు ఎక్కడంతో కాళ్ళకు తీవ్రగాయాలు అయ్యాయి. అతనిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

# గాందీనగరు దగ్గర హత్యాయత్నం

**నంద్యాల, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న గాందీనగరు వద్దవ్యక్తిపై హత్యాయత్నము జరిగిన సంఘటన అదివారము మద్యహ్నము చోటు చేసుకుంది. దూదేకుల సుబాన్ అనే వ్యక్తిపై పరుశురాం అనే వ్యక్తి దాడి చేసినట్లు సమాచరాము. విషయం తెలిసిన వెంటను మూడవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని పక్కనే ఉన్న ఉదయానంద అసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారుఅనంతనము హత్యాయత్నము చేయబోసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తునట్లు సమాచరము.